


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 363 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శుక్రవారం ఆగస్టు 01 2025

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి..

**ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ**

**న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ




ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ని బీఆర్ఎస్ కోరింది. స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఉండటంతో ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు.. స్పీకర్‌ను 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పగా.. స్పీకర్.. తనను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదు అన్నారు. దాంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది



## గుజరాత్‌లో స్వల్ప భూకంపం

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో గురువారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదైనట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మాలాజికల్ రీసెర్చ్ (ఐఎస్ఆర్) వెల్లడించింది. భూకంపం ఉదయం 9.52 గంటల ప్రాంతంలో సంభవించిందని తెలిపింది. కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు ఐఎస్ఆర్ పేర్కొంది. ఈ స్వల్ప భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి వెల్లడించారు. కచ్ జిల్లా భూకంపానికి వెరీ హై రిస్క్ జోన్ అని పేర్కొన్నారు. తక్కువ ప్రకంపనలతో ఇక్కడ తరుచుగా భూంకపాలు సంభవిస్తాయన్నారు. కాగా, 2001లో సంభవించిన భూకంపం వల్ల కచ్‌లో 13,800 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. అలాగే 1.67 లక్షల మంది గాయపడ్డారు

## పాకిస్థాన్‌కు భారత్ ఝలక్..

**చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు!**

-సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత

-జమ్ముకశ్మీర్‌లో కీలక ప్రాజెక్టులపై కేంద్రం దృష్టి

-సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు

చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టును పునఃప్రారంభించడం ద్వారా పాకిస్థాన్‌కు భారత్ అడ్డుకట్ట వేయనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాల నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేసిన తర్వాత భారత్ జమ్ముకశ్మీర్‌లో పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు సిద్ధమవుతోంది.

2





## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

2



## సుప్రీంకోర్టు తీర్పు మంచి పరిణామం

-రామచందర్ రావు

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శ

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

2



సిగాచీ పరిశ్రమ పేలుడు..

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కె. బాబురావు

మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పిటిషన్



## ఆ పెట్టెల లెక్క జగన్‌కే బాగా తెలుసు!...

**లిక్కర్ స్కాంపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు -సచివాలయంలో నారా లోకేశ్ ప్రెస్ మీట్**

**-హైదరాబాదులో నగదు పట్టుబడడంపై స్పందన**

**-ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని వ్యాఖ్యలు**

లిక్కర్ కుంభకోణంపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి, ఏ పెట్టెలో ఎంత డబ్బు చేరుతుందో జగన్‌కే బాగా తెలుసని మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫాంహౌస్ లో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ కుంభకోణంలో ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని లోకేశ్ ఎద్దేవా చేశారు. లోకేశ్ మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ రూ. 400 కోట్ల బంగారం కొంటుందా? లిక్కర్ బంగారంతో తయారు చేస్తారా?" అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ముతో అద్భుతమైన పెట్టుబడులు పెట్టవచ్చని వీరు నిరూపించారని, ఇది రాజకీయాల్లో నేరమయతత్వానికి గొప్ప ఉదాహరణ అని విమర్శించారు. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ఆర్ కంపెనీకి డబ్బు బదిలీ అయిందని, అక్కడి నుంచి జగన్‌కు చేరిందని లోకేశ్ స్పష్టం చేశారు. పీఎల్ఆర్ సంస్థ అవినీతి కంపెనీ అని, లిక్కర్ కంపెనీ నుంచి పీఎల్ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లిందో సూటిగా ప్రశ్నిస్తున్నానని లోకేశ్ డిమాండ్ చేశారు. తమ అకౌంట్ కు డబ్బు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డి చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న కల్తీ మద్యంపై కూటమి పోరాడిందని, ఇప్పుడు పారదర్శకమైన పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు.

**"జగన్ బయట తిరుగుతున్నారంటే ఎమర్జెన్సీ లేదనే అర్థం!"**

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలను లోకేశ్ తీవ్రంగా ఖండించారు. "అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. నెల్లూరులో జగన్ పర్యటించే ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల మట్టి తొలగించబడిందని, దాన్ని తమపై రుద్దవద్దని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ అద్దాన్ని పగలగొట్టడం వల్ల రూ. 16 లక్షల నష్టం వచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయిందని లోకేశ్ గుర్తు చేశారు.


మాజీ ముఖ్యమంత్రి బయటకు వెళితే 3,000 మంది పోలీసులను వినియోగిస్తున్నామని, ముఖ్యమంత్రికి కూడా అంత భద్రత ఉండదని లోకేశ్ వివరించారు. ఈరోజు నెల్లూరు పర్యటనలో కూడా వైసీపీ కార్యకర్తలు పోలీసులను కొట్టారని, పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం జగన్ మాదిరిగా సొంత కార్యకర్తలను చంపలేదని లోకేశ్ అన్నారు. తల్లిపైన కేసు గెలిచాక సంబరాలు చేసుకున్న ఏకైక కొడుకు జగన్ మాత్రమే అని, తల్లి, చెల్లిపైనా ఎవరైనా కేసు పెడతారా అని లోకేశ్ మండిపడ్డారు. 2021లో వారికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను లాగేసుకున్న నాయకుడు జగన్ అని, తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారని లోకేశ్ దుయ్యబట్టారు.

రాజ్యాంగం అందరికీ తిరిగే స్వేచ్ఛను ఇచ్చిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తాము అమలుచేస్తున్నామని లోకేశ్ పునరుద్ఘాటించారు. జగన్ పర్యటనకు వెళ్లినపుడు పోలీసులు జనాలను క్రమబద్ధీకరిస్తున్నారని, ఆయనపై జనం పడితే మళ్లీ తమకు భద్రత ఇవ్వలేదని చెబుతారని అన్నారు. మందు, డబ్బు ఇచ్చి జనాలను వారి కార్యక్రమాలకు తోలుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జగన్ కారు కిందపడి ఒక వ్యక్తి చనిపోయారని, ఒకరు గుండెపోటుతో మరణించారని, అంబులెన్స్‌లో చిక్కుకొని మరొకరు చనిపోయారని లోకేశ్ గుర్తు చేశారు. అటువంటివి జరగకుండా క్రమబద్ధీకరిస్తే తప్పు ప్రభుత్వానిది అంటారని ఆయన విమర్శించారు. జగన్ లా తాము గేట్లకు తాళ్లు కట్టడం లేదని, చంద్రబాబు ఇంటి చుట్టూ 144వ సెక్షన్ అమలు చేసినట్టుగా తాము చేయడం లేదని లోకేశ్ స్పష్టం చేశారు

## పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారు

- అనిత ఆగ్రహం

2



# పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారు.

వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు.

ఇవాళ జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.

ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దాంతో హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ ఎన్‌వీఎన్ భట్టి, జస్టిస్ అమానుతుల్లా ధర్మాసనం ఈ రోజు తీర్పును వెల్లడించింది. ఇక, విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని మండిపడింది.

## మానవత్వం పరిమళించిన వేళ



అక్షర విజేత,ప్యాపిలి:
పట్టణానికి చెందిన మిరపకాయల రంగనాథ్,ప్రవీణా దంపతులు కొంతకాలం క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో అనాధగా మారిన వారి కుమారుడు వినయ్ కుమార్ ఉన్నత చదువులకు ప్రస్తుతం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువును కొనసాగిస్తున్నాడు ఆర్థిక పరిస్థితులు ఆటంకం కలిగిస్తుడడంతో ఆ విషయం తెలుసుకున్న ప్యాపిలి పట్టణానికి చెందిన మిత్రబృందం గరికపాటి మధు, వెంకట సత్యనారాయణ, డాక్టర్ దేవేంద్ర , వంకదారి శ్రీధర్, రామానాయుడు, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీధర్ రాజు, కూరగాయల హరికృష్ణ, వంకదారి ఫనిధర్, వాడురి రవి కుమార్ ,కొసల రాంబాబు తదితరులు గురువారం 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిరపకాయల వినయ్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వినయ్ కుమార్ ఉన్నత చదువులకు తామన్తా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనాధగా మారిన వినయ్ కుమార్ కు ఆర్థిక సాయం చేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మిత్ర బృందానికి పట్టణ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఫ్లోర్ బాల్ జిల్లా జిల్లా జట్టు ఎంపిక



అక్షర విజేత బాపట్ల,ఐలవరం
జూలై 31 తేదీన భట్టిప్రోలు మండలం ఐలవరం హై స్కూల్ నందు అండర్ 14 అండర్ 19 బాల బాలికల జిల్లా సెలక్షన్స్ జరిగాయి బాపట్ల జిల్లా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఇక్కడకు వివిధ స్కూల్ నుండి బాల బాలికలు పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలా బాలికలను సెలెక్ట్ చేయడం జరిగింది ఆగస్టు మూడో తారీఖున నర్సరావుపేట లోని కే-రిజ్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగేటువంటి 19వ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులుగా ప్రకటించబడుతుంది. ఈ జిల్లా సెలక్షన్స్ ఐలవరం హెడ్మాస్టర్ అయినటువంటి మాచర్ల .మోహన్ రావు మరియు పి.డి తుమ్మ శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు తీర్పు మంచి పరిణామం

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది ఒక మంచి పరిణామమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై కూడా రామచందర్ రావు స్పందించారు. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తుందో లేక జనాన్ని మోసం చేసే యాత్ర చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందని ఆయన అన్నారు.

## నేడు పాయకరావుపేటలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి జన్మదిన వేడుకలు

### -మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు



అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :వైసిపి సీనియర్ నాయకులు,ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా జన్మదిన వేడుకలు ఇక్కడి వై జంక్షన్ వద్ద గల దగ్గుపల్లి సాయిబాబా కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 లకు ఘనంగా నిర్వహిస్తారని మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జడ్పీటీసీ లంక సూరిబాబు, వైసిపి సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్, ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి బాబీ ముఖ్య అధితులుగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ముందుగా వైసిపి సీనియర్ నేత దగ్గుపల్లి పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం చేపడుతారన్నారు. అభిమాన నేత దగ్గుపల్లి జన్మదినోత్సవ వేడుకలు బందుగణం, హితులు,సన్నిహితులు స్నేహితులు, శ్రేయోభిలాషులు సహా అశేష అభిమానుల నడుమ ఘనంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఇక్కడ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) లో రోగులకు పాలు,పండ్లు రొట్టెలను పంచనున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీ లు సహా అనుబంధ విభాగాల సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు కోరారు.

## ఎమ్మార్పీస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీ నిర్మాణం



అక్షరవిజేత, రామకుప్పం:
మండల పరిధిలోని 89 పెద్దూరు లో ఎమ్మార్పీస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీ నిర్మాణం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం కో ఇంచార్జ్ వెంకటేష్ మాదిగ మరియు రామకుప్పం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఆగస్టు 19న మందకృష్ణ మాదిగ చిత్తూరు జిల్లా వస్తున్న సందర్భంగా మాదిగల చైతన్య మహాసభకు మండలంలోని ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ సభ్యులు కమిటీ ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు కనివిని ఎరుగని విధంగా సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ ,కుప్పం సీనియర్ నాయకులు రాఘవేంద్ర మాదిగ, యువత నాయకుడు పాలని మాదిగ, ఆర్ మణి, వి సురేష్, బీవీ సుబ్రహ్మణ్యం, వి సురేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, శివలింగప్ప, కృష్ణప్ప, తులసి, మురళి, మురుగే, నరసింహా, మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## సిగాచీ పరిశ్రమ పేలుడు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, మరో 8 మంది ఆచూకీ లభ్యం కావడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. మృతుల ఆచూకీ లేని కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటివరకు చెల్లించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేలుడుకు గల కారణాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. భానూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలు పటిష్ఠంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజలకిచ్చిన హామీల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారు : ప్రత్తిపాటి

### - అన్నదాతా సుఖీభవ, ఉచిత బస్సుప్రయాణం అమలుతో కొత్త శకం మొదలైనట్టే : ప్రత్తిపాటి

### - యువత జీవితాలు బాగుపడటం జగన్ కు ఇష్టం లేదు : ప్రత్తిపాటి

### - పట్టణంలోని పలువార్డుల్లో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రత్తిపాటి.








అక్షర విజేత చిలకలూరిపేట
రైతులకు అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం హామీల అమలుతో కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనలో నూతన శకం మొదలైందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిచారన్న ప్రత్తిపాటి.. వైసీపీప్రభుత్వంలా అబద్ధపు వాగ్ధానాలతో ప్రజల్ని మోసగించలేదన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం పట్టణంలోని 33 వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. పెట్టుబడులు, పరిశ్రమలతో యువత జీవితాలు బాగుపడటాన్ని జగన్ భరించలేకపోతున్నాడుచంద్రబాబు నాయకత్వంలో మంత్రులు బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమైందన్న ప్రత్తిపాటి.. అక్కడి ప్రభుత్వం, ప్రముఖ కంపెనీలు, బడా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తంచేశారన్నారు. చంద్రబాబు కృషి ఫలించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, యువతకు ఉద్యోగ,..ఉపాధి అవకాశాలు లభించడాన్ని జగన్ భరించలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన హయాంలో జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ అని చెప్పి యువతను మోసగించిన జగన్, చివరకు తన పార్టీ వారినే తన దోపిడీ రాజకీయాలకు వాడుకొని వదిలేశాడన్నారు. వాలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత లేకుండా చేసిన జగన్ చర్యతో 2లక్షల పైచిలుకు వైసీపీ కార్యకర్తలే తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనుల్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. కొత్త పింఛన్లు మంజూరయ్యే సమయానికి అర్హులను గుర్తించాలని, తల్లికి వందనం సాయం కూడా అందేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్ , పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, పంగులూరి వెంగళ రాయుడు , మున్సిపల్ డి.ఈ రహీం ,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు,వార్డు నాయకులు, పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పాకిస్థాన్‌కు భారత్ ఝలక్..

చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఇటీవల అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించింది. ఇదివరకే తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1,856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ. 22 వేల కోట్లు అవుతుందని అంచనా. దీనిని రెండు దశల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. చివరగా పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు కూడా రావడంతో ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది.

# దోమలు బాబోయ్..దోమలు


**దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టండి.**

**- ప్రజల అవసరాలను గుర్తించండి.**

**-సాయంత్రం వేల దోమల ఉధృతి అధికంగా ఉంది**

**- పంచాయతీ అధికారుల శ్రద్ధ ఏది**

**- ప్రజల పట్ల జాలి దయ చూపండి.**



అక్షర విజేత,ప్యాపిలి
దోమలు బాబోయ్ దోమలు సాయంత్రం 6 దాటితే ప్రజలు నరకం చూస్తున్నారు. కనీసం ఫాగింగ్ అయిన చేయండి. ప్రజల అవసరాలు గుర్తించండి శుభ్రత పరిశుభ్రత ఎక్కడ, మురికి కాలువలు తాండవం చేస్తున్నాయి. ప్యాపిలి పట్టణంలో దోమల బెడద పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఫాగింగ్ నిర్వహించడమే కాక పారిశు ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు. దోమల ప్రతాపం చూపిస్తున్నాయి . దోమల ఉధృతి వలన ప్రజలు అనారోగ్యం బారిన పడకముందే జాగ్రత్తగా ఫాగింగ్ యంత్రాలు తెప్పించి ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలని. గ్రామంలో మురికి కాలువల పరిస్థితి పరిశీలించి అక్కడ ఎక్కువగా ఫాగింగ్ యంత్రాలతో దోమల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాలని,దోమల నివారణకు ప్రతి కుటుంబ సభ్యులు వారి ఇంటి వద్ద మురికి నీరు లేకుండా చూడాలని,దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలి. పంచాయతీ సిబ్బంది సహకారంతో పనులు చేపట్టాలని అనేక మంది ప్రజలు కోరుతున్నారు.వర్షాభావ పరిస్థితుల వలన డ్రైనేజీ, దోమలు బెడద విపరీతంగా ఉంటుంది. వీటిపై ఆయా పంచాయతీల వారు దృష్టిపెట్టాలని ప్రజల అవసరాలు కూడా గుర్తించాలని పలువురు పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్యోగుల సేవలు ఆదర్శనీయం

## -మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగ నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసి ఉన్నతాధికారుల ప్రజల మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ దేటా రవికుమార్, ఇంజనీరింగ్ కార్యాలయంలో సబర్డినేట్గా పనిచేసిన పాతపాటి ఆంజనేయరాజు సేవలను ఉద్యోగులందరూ ఆదర్శంగా తీసుకోవాలని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన రవికుమార్, ఆంజనేయరాజును మున్సిపల్ కౌన్సిల్ హాల్లో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రవికుమార్, ఆంజనేయరాజులు పార్టీలకతీతంగా సేవలు అందించారన్నారు. వారి సేవలు మరువలేనివని, ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందిస్తూ, అందరి మన్నలు పొందడం అభినందనీయం అన్నారు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసే ఉద్యోగులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపో తారన్నారు. సన్మాన గ్రహీత అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ ఇదే మున్సిపాలిటీలో అకౌంటెంట్, రెవెన్యూ ఆఫీసర్ గా అసిస్టెంట్ కమిషనర్ గా సేవలు అందించడం అదృష్టమన్నారు. ఉద్యోగ రీత్యా ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే క్షమించాలని కోరారు, ఉద్యోగ బాధ్యతల్లో నాకు తోటి ఉద్యోగులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. మరో సన్మాన గ్రహిత ఆంజనేయరాజు మాట్లాడుతూ సుమారు 44 సంవత్సరాల పాటు ఆఫీస్ సబర్డినేట్ గా సేవలు అందించాలని, నా ఉద్యోగ సేవలో అధికారుల నుంచి ప్రజా ప్రతినిధుల నుంచి మంచిగా అభినందించబడటం నా జీవితంలో మర్చిపోలేను అన్నారు. నాకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఈలి ఆంజనేయులు కు ఋణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఈతకోట తాతాజీ, దేవతి పద్మావతి, మున్సిపల్ ఉద్యోగులు కూటమి నాయకులు , మాజీ కౌన్సిలర్లు, వార్డు సచివాలయ ఉద్యోగులు, సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

# రాజవరం సాగునీటి కాలువ పూడికతీత పనులకు శ్రీకారం

**జేసిబికి టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన మండల టిడిపి నాయకులు**





అక్షర విజేత పాయకరావుపేట : మండలంలోని రాజవరంలో గల సాగు నీటి కాలువ పూడికతీత పనులకు మండల టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు.మండల పార్టీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు) ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,సాగు నీటి సంఘం అధ్యక్షుడు పిరమళ్ళ గోవిందరావు మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్,పిఎల్.పురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వర రావు(బాబులు), సహా ఆ పార్టీ శ్రేణులు ముందుగా జెసిబికి టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఎలమంచిలి డివిజన్ నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కాలువ పూడికతీత పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొడుకుల రాంబాబు టిడిపి సీనియర్ నాయకులు వేములపూడి అప్పారావు,సాగునీటి సంఘం సభ్యులు అడపా శ్రీను,పట్టేమ హరీ,సేదులూరి రామచంద్రరావు సహా రైతులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రుడి సన్నిధిలో బంగారు పల్లకి సేవ



అక్షర విజేత మంత్రాలయం
పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో గురవారం ఉదయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారికి ఎంతో విశిష్టమైన వారం పురస్కరించుకొని బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, శ్రీ మఠం దివాన్ జీ.కె ఆచార్, సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి విశేష పూజలు చేపట్టి,అశేష జనవాహిని నడుమ, భాజాభజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి,నరసింహ స్వామి, సెక్యూరిటీ సూపర్వైజర్ మూర్తి , సురేష్,సెక్యూరిటీ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని అంటున్న నూతన డీఎస్పీ సబ్ డివిజన్ డీఎస్పీ గా ఎం ఎస్ భార్గవి పదవీ బాధ్యతలు



అక్షర విజేత ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నూతన డిఎస్పి ఎం ఎస్ భార్గవి పేర్కొన్నారు గురువారం సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబ్ డివిజన్ డిఎస్పి గా ఎం ఎస్ భార్గవి పదవీ బాధ్యతలు స్వీకరణ జరిగింది విధులు నిర్వహిస్తున్న సబ్ డివిజన్ డిఎస్పి ఉపేంద్ర బాబు కర్నూల్ జిల్లా దిశ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లడం జరిగింది. అదే స్థానంలో నూతనంగా సబ్ డివిజన్ డిఎస్పీగా ఎం ఎస్ భార్గవ్ పదవి బాధ్యతలు చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టౌన్ సీఐ. ఎస్సై అర్బన్ ఎస్ఐ. అర్బన్ సీఐ. మంత్రాలయం ఎస్సై .సీఐ. మాధవరం ఎస్సై పాల్గొనడం జరిగింది



# పేటలో సుపరిపాలన తొలి అడుగులో టిడిపి నేతల ఇంటింటి ప్రచారం

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాల్ల వరహాల బాబు ల ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు అపార్టీ శ్రేణులతో కలిసి గురువారం పట్టణంలోని పలు వీధుల్లో విస్తృత పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చెరుకూరి పేరాజు సహా టిడిపి నాయకులతో కలిసి పట్టణంలోని నాగరాజు పేట,లింగాల కాలనీ,ముస్లిం వీధి తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి కాలనీ వాసులకు వివరించారు.ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు అక్కడి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భూత్ ఇన్చార్జ్ లు పల్లా శ్రీను,కడియం శివ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని తినే తేలు పిల్లలు



అక్షర విజేత,ప్యాపిలి:
ప్రకృతిలో ప్రేమ, మమకారానికి ప్రతీకగా తల్లిని చూస్తారు. అయితే కొన్ని జంతు జాతుల్లో ఈ సూత్రాలు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తాయి. అటువంటి విస్మయకరమైన, భయానకమైన జీవం తేలు.శాస్త్రీయంగా ఈ సంఘటనకు "మ్యాట్రోఫాగీ"అని పేరు. తేలు తల్లి ఒకేసారి సుమారు వంద పిల్లలకు జన్మనిస్తుంది. తల్లి తన పిల్లలను తన వీపుపై కూర్చోబెట్టుకొని సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లే క్రమంలోనే అనూహ్యమైన ఘటన జరుగుతుంది. అదేంటంటే... ఆ పుట్టిన పిల్లలు తల్లి శరీరంలోని మాంసాన్ని తినడం ప్రారంభిస్తాయి!తల్లి శరీరం పూర్తిగా మిగిలిపోయేంతవరకు పిల్లలు దానిపై నుంచే జీవిస్తాయి. శరీరం పూర్తిగా ఖాళీ అయిన తర్వాతే అవి కిందికి దిగి స్వతంత్ర జీవితం ప్రారంభిస్తాయి. తల్లిని తినడం తేలు పిల్లల జీవన ప్రమేయంలో భాగమై ఉంది.

# పాయకరావుపేటలో ముమ్మరంగా దోమల నివారణ రసాయనాల పిచికారి

## -సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫాగింగ్ పనులను పర్యవేక్షిస్తున్న కార్యనిర్వణ అధికారి ఎంపీఎస్ లవరాజు




అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :దోమల నివారణ చర్యలో భాగంగా సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధులలో దోమల నివారణ రసాయనాల పిచికారి (ఫాగింగ్) కార్యక్రమం చురుకుగా సాగుతుంది. సంబంధిత వార్డు సభ్యుల సూచనల మేరకుఈనెల 22వ తేదీ నుంచి పట్టణంలోని పలు వీధుల్లో ఆరంభించిన ఫాగింగ్ పనులను పంచాయితీ కార్యనిర్వణ అధికారి ఎంపీఎస్ లవరాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాపంచాయతీ సిబ్బంది గురువారం పట్టణంలోని చాకలిపేట నుంచి రాజు గారిబీడు,నాగరాజుపేట నుండి జివిఆర్ నగర్ వరకు గల పుర వీధులలో దోమల నివారణ రసాయనాల పిచికారి (ఫాగింగ్) పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి ఎంవిఎస్ లవరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అరట్లకోటలో సుపరిపాలన తొలి అడుగులో టిడిపి నేతల విస్తృత పర్యటన

## -మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ సారధ్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాల బాబు

## -గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను సహా పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూం,విపత్తు నిర్వహణ శాఖల వంగలపూడి అనిత ఆదేశాల మేరక మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదివ్ సారధ్యంలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాల్ల వరహాల బాబు,ఆ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను ఆ పార్టీ శ్రేణులతో కలిసి 3,వ క్లస్టర్ అరట్లకోట గ్రామంలో గురువారం విస్తృత పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు యాళ్ల వరహాలు బాబు, కట్టా శ్రీను లు టిడిపి శ్రేణులతో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూనే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై గ్రామస్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు.ఇందులో భాగంగా టిడిపి నాయకులు గ్రామస్తుల సమస్యలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,ఆపార్టీ నాయకులుచిట్టిపల్ల బాబ్జి, అరట్లకోట గ్రామ భూత్ ఇన్చార్జ్ లు,కో కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేయింగ్ గెస్ట్ జగన్ పెయిడ్ రాజకీయాలతో రాష్ట్రప్రగతిని అడ్డుకుంటున్నాడు : ప్రత్తిపాటి

**- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతాన్నితట్టుకోలేే, జగన్ పరామర్శల పేరుతో దుష్ప్రచారం చేస్తున్నాడు. : ప్రత్తిపాటి**

**- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలన్న తనపన్నాగాలు అమలుకావడం లేదన్న అసూయ, అక్కసు జగన్ లో స్పష్టంగా కనిపిస్తోంది :ప్రత్తిపాటి**

**- జగన్ భ్రష్టుపట్టించిన విద్యారంగాన్ని సంస్కరించి, దేశానికే ఆదర్శంగా నిలపాలన్న పట్టుదలతో లోకేశ్ పనిచేస్తున్నారు : ప్రత్తిపాటి**

**- రూ.50లక్షల ఎంపీ నిధులతో నిర్మించే తరగతిగదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ.**

అక్షర విజేత చిలకలూరిపేట

పరామర్శలు, పలకరింపుల ముసుగులో రాష్ట్రంలో అలజడులు రేపి, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్న తన పన్నాగాలు పారడం లేదన్న అక్కసు, అసూయ జగన్ లో కనిపిస్తోందని, ఆ ద్వేషంతోనే ఆయన ప్రభుత్వంపై, పోలీస్ వ్యవస్థపై అభాండాలు వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్.వీ.ఎస్.సీ.వీ.ఎస్ (%=ఋాజఋా%) హైస్కూల్ నందు రూ.50లక్షల ఎంపీనిధులతో నిర్మించ తలపెట్టిన 3వ తరగతి క్లాస్ రూమ్స్ నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి ప్రత్తిపాటి గురువారం శంఖుస్థాపన చేశారు.

**విద్యార్థుల ప్రతిభాసామర్థ్యాలను గుర్తించి విద్యాభ్యాసం చేయండి**

శంఖుస్థాపన అనంతరం పాఠశాలలోని తరగతి గదుల్ని ప్రత్తిపాటి, కృష్ణతేజ పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధిలోపం లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారికి సూచించారు. ప్రతి విద్యార్థి





మేథస్సు, ప్రతిభాసామర్థ్యాలను జాగ్రత్తగా పసిగట్టి, వారు గ్రహించే విధంగా సరళతరంగా విద్యాబోధన చేయాలన్నారు. నాడు-నేడు పేరుతో గతపాలకులు విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తే, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**తన దోపిడీకి సహకరించినవారిని కాపాడుకోవాలనే జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు**

అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన ఫలప్రదమైందన్నారు. రాష్ట్రంలోని అవకాశాలు, మానవ, ప్రకృతి వనరుల లభ్యతను పారిశ్రామికవేత్తలకు, సింగపూర్ ప్రభుత్వానికి వివరించడంలో ఏపీ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుచేస్తున్న కృషిని తట్టుకోలేకే జగన్, నెలలో రెండుమూడుసార్లు పేయింగ్ గెస్ట్ లా రాష్ట్రానికి వచ్చి స్వార్థరాజకీయాలు చేస్తున్నాడన్నారు. పేయింగ్ గెస్ట్ చేస్తున్న పెయిడ్ రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదన్న ప్రత్తిపాటి, ప్రభుత్వంపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. కేవలం తన హాయాంలో జరిగిన దోపిడీ, అవినీతిపై కూటమిప్రభుత్వం చేస్తున్న సమగ్ర విచారణను అడ్డుకోవాలి, తన దోపిడీకి సహకరించిన ప్రతి ఒక్కరినీ



కాపాడుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, కంచర్ల కరుణ, కునల ప్రమీల, కొత్త కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు మైలవరపు శివానంద, బేతంచర్ల కోటేశ్వరరావు, మున్సిపల్ డి.ఈ రహీమ్, తదితరులున్నారు.

## జనసేన పార్టీలో యువతను భవిత నేతలుగా తీర్చిదిద్దుతాం

### -జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :

భావితరాలకు విలువలతో కూడిన రాజకీయాలను అందించడం కోసం యువతను భవిత నేతలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధ్యక్షతన జిల్లా ముఖ్య నేతలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి,శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్,పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు, బోడపాటి శివదత్ మాట్లాడుతూ మన సమావేశాల్లో మాట్లాడుకునే వీడియోలు వైసీపీ ఫేక్ ఐడీలతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ మన పార్టీని,పార్టీ నాయకులను చులకన చేస్తూ కుట్రలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన అటువంటి ఫేక్ ప్రచారాలలను పార్టీ క్యాడర్ సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసిన హరిహర వీరమల్లు సినిమా విషయమై మనమంతా ఏ విధంగా కలిసికట్టుగా ఎదుర్కొన్నామో అలాగే మన జనసేన పార్టీ నాయకులకు మనం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి ఎంఎల్ఏ సుందరపు విజయ్ కుమార్,అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ లు





పివిఎస్ఎన్ రాజు,గంగులయ్య, సూర్యచంద్ర,చిరంజీవి, పంచకర్ల సందీప్ సహా జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి పదవి విరమణసభకు హాజరై, వారిని సన్మానించిన మాజీ మంత్రి,శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత గణపవరం



చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న ఆదిరాలా పద్మావతి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన వీడ్కోలు సభకు హాజరై, వారిని సన్మానించిన మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పద్మావతి గడిచిన 36 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎన్నో పాఠశాలల్లో ఇంగ్లిష్ టీచర్ గా పనిచేసి, ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది, ఎంతోమంది భవిష్యత్ కి బాటలు వేసిన పద్మావతి కి పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## చిలకలూరిపేట డిపోలో ఘనంగా ఉద్యోగుల పదవీ విరమణ సన్మానం

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేటలోని ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ అద్దంకి వరప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు డిపో అధికారులు, యూనియన్ నాయకులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ముఖ్య అతిథుల ప్రసంగాలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపో మేనేజర్ ఎస్. రాంబాబు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. కోటేశ్వరరావు, మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ నుండి అమల్లోకి రానున్న “శ్రీశక్తి పథకం” గురించి కీలక ప్రకటన చేశారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ఇది “సూపర్ సిక్స్ పథకాల్లో” భాగంగా ఉంటుందని ఆయన తెలిపారు. మహిళల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావులకు ఈ సందర్భంగా మౌలాలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూనియన్ తరపున ఘనంగా సన్మానం చేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

చిలకలూరిపేటలోని ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ అద్దంకి వరప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు డిపో అధికారులు, యూనియన్ నాయకులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

**ముఖ్య అతిథుల ప్రసంగాలు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపో మేనేజర్ ఎస్. రాంబాబు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. కోటేశ్వరరావు, మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ నుండి అమల్లోకి రానున్న “శ్రీశక్తి పథకం” గురించి కీలక ప్రకటన చేశారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ఇది “సూపర్ సిక్స్ పథకాల్లో” భాగంగా ఉంటుందని ఆయన తెలిపారు. మహిళల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావులకు ఈ సందర్భంగా మౌలాలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూనియన్ తరపున ఘనంగా సన్మానం చేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు






## పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి 14 వ వార్డులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని 14 వ వార్డు లో వార్డు అధ్యక్షులు జాన్ షైదా అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా యూత్ ప్రెసిడెంట్ కందుల శ్రీకాంతు, మాజీ సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు పటేల్, మాజీ పట్టణ అధ్యక్షులు తలహా ఖాన్ , పొన్నం చంద్రశేఖర్, చెన్నం శెట్టి రాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొచ్చర్ల కిషోర్, పట్టణ ఉపాధ్యక్షులు పూస రమేష్, గోపతోటి జాను, పట్టణ ప్రధాన కార్యదర్శులు బండారు జయ , తుపాకుల రామకృష్ణ, పట్టణ కార్యదర్శులు బడేమియా, ఆముదాల అంజి, రామిశెట్టి శివప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జమీర్, పార్టీ ట్రెజరర్ ఇర్రి రాఘవ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సునీత, అంగన్వాడి వింగ్ దాసరి అంజలి , మున్సిపాల్ వి%శీ%గ్ సాపాసైదావలి,14 వ వార్డు ప్రెసిడెంట్ షేక్ జాన్ షైదా, నాగూర్ (గోరా) , బిలాల్ , బాజీ, అన్నపరెడ్డి అంకమ్మరావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వందిత సాయి- ఆద్యసాయి లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

అక్షర విజేత చిలకలూరిపేట



చిలకలూరిపేట పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు తాళ్ళూరి సాంబశివరావు మనుమడు - మనమరాలి సాంప్రదాయ నూతన వస్త్ర బహుకరణ వేడుక జరుగుచుండగా, ఆ వేడుకలో పాల్గొని చిన్నారులు వందిత సాయి- ఆద్యసాయి లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ వేడుకలో వారి వెంట పమిడి శ్రీనివాస్, నన్నపనేని వెంకటరావు తదితరులున్నారు.